ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చిత్రంలో వైద్యారోగ్య శాఖ అధికారులు

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 20 : ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ సర్కార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వైద్యారోగ్యసమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలన్నారు. మాతాశిశు మరణాలను తగ్గించాలని ఏఎన్ఎంలకు సూచించారు. గర్భిణుల పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు వెంక ట్రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజుగౌడ్, జిల్లా ఉపవైద్యా ధికారి విజయలక్ష్మి, జిల్లా ప్రోగామ్ అధికారులు పూర్ణిమ, తిరుపతి, హెల్త్‌ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, హెల్త్ సూపర్ వైజర్లు, ఏఎన్ ఎంలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

నందిగామ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నంది గామ మండలం బండోనిగూడలో గ్రామానికి చెందిన పసుల బుచ్చయ్య సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఉచిత వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించి మాట్లాడారు. షాద్‌నగర్ నుంచి బండోనిగూడ గ్రామానికి త్వరలో రెండు లైన్ల బీటీ రోడ్డు, మహిళా కమ్యూనిటీ భవనం, సబ్ రేషన్ షాపు ఏర్పాటు, గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఎంపీటీ సీలు కొమ్ముకృష్ణ, కుమారస్వామిగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ, హరినాథ్‌రెడ్డి, నాయకులు కృష్ణ, వీరేందర్‌గౌడ్, నర్సింహ, శ్రీశైలం, రాజు, యాదయ్య, తిరుపతి, ఆంజనేయులు, పాంటు, మల్లేశ్, కుమార్, అశోక్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం..

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట అంబ భవానీ, ఆంజనేయస్వామి ఆలయాల నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నరేందర్‌తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు ముత్యాల రాజు పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేం దర్, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మండల మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాం త్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి శివకుమార్, హరి నాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అర్లయాదయ్య, శ్రీశైలం, భవానీశం కర్, మల్లేశ్, బాలరాజుగౌడ్, శ్రీశైలం, భీమయ్య, రాజు, పెంటారెడ్డి, అలీ, వీరేశం, గిరి, బాబా పాల్గొన్నారు.

సాయిచంద్ జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సాయిచంద్ సతీమణి రజిని

సాయిచంద్ సేవలు మరువలేనివి

కడ్తాల్, సెప్టెంబర్ 20 : తెలంగాణ ఉద్య మంలో గాయకుడు సాయిచంద్ చేసిన ఉద్య మాలు, పోరాటాలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు మహేశ్ హెచ్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయిచంద్ జయంతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, సాయిచంద్ సతీమణి, తెలంగాణ రాష్ట్ర గిడ్డం గుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తాలో సాయిచంద్ చిత్రప టానికి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మలి దశ తెలంగాణ ఉద్యమంలో సాయి చంద్ తన పాటలతో తెలంగాణ ప్రజానీ కంలో ఉద్యమ స్ఫూర్తిని నింపారని తెలి పారు. సాధారణ ఎన్నికలతోపాటు ఉప ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయాలకు ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నా యక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరె క్టర్ లాయక్‌అలీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌ని అరికట్టాలి

జిల్లా అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి పాపారావు

సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డిజిల్లా అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి పాపారావు

షాబాద్, సెప్టెంబర్ 20: ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పైన ప్రజలకు అవగాహన కల్పించి, పరీక్షలు చేయించుకునేలా చూడాలని రంగారెడ్డిజిల్లా అదనపు వైద్యారోగ్యశాఖ అధికారి పాపా రావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం రంగారెడ్డిజిల్లా ఇంటిగ్రే టెడ్ స్టాటజీ ఫర్ హెచ్ఐవీ ఎయిడ్స్, జిల్లా ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్యారోగ్యశాఖ భవనంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెచ్ఐవీ కౌన్సెలింగ్, స్క్రీనింగ్‌పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2030 సంవత్సరం నాటికి హెచ్ఐవీ ఎయి డ్స్‌ని అరికట్టాలని కేంద్రం పిలుపునిచ్చిందని, మన పంతుగా కృషి చేసి ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. త్వరలోనే అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు హెచ్ ఐవీ పరీక్ష కిట్స్ పంపిణీ చేస్తామని, వెంటనే టెస్టులు ప్రారంభించాలన్నారు. ప్రతినెలా హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో దిశ మేనే జర్ నరేందర్, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ రమేశ్, ఐసీటీసీ కౌన్సిలర్స్, అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో
రక్తహీనత నివారణ

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20 : మండలంలోని బాట సింగారం అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాస వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సీడీపీవో రేణుక ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణులు, బాలింతలకు పోషకాహారాన్ని అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఇస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వలన రక్తహీనత సమస్యల రాకుండా నివారించవచ్చని సూచిం చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాజీ, పోషణ అభి యాన్ యాదగిరి, కొహెడ సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు, ఆశలు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్ట్..రిమాండ్

కడ్తాల్, సెప్టెంబర్ 20: వినాయక నిమజ్జనంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన ఘటన శుక్రవారం కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో పరి ధిలో జరిగింది. దీనిపై సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండాలో గురువారం గణేశ్ నిమజ్జనం నిర్వహించారు. నిమజ్జనానికి కానిస్టేబుల్ మహేశ్, హోంగార్డు లక్ష్మణ్ బందోబస్తుకు వెళ్లారు. తండాకు చెందిన నేనావత్ సేవ్యా పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించి బూతులు తిడుతూ వారిని నెట్టివేసి విధులకు భంగం కలిగించాడు. కానిస్టేబుల్ మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సేవ్యాపై కేసు నమోదు చేసి రిమాండ్ తర లించినట్లు సీఐ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

షాబాద్, సెప్టెంబర్ 20: షాబాద్ మండలంలోని అప్పారె డ్డిగూడ గ్రామంలో అమెజాన్ వెబ్‌సర్వీస్ సహకారంతో సెర్చ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి పూజిత, అమెజాన్ వెబ్ సర్వీస్ ప్రతినిధులు శంకరన్, తాతాజీ, కృష్ణ చైతన్య, జాన్, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్య దర్శి మహేందర్, అంగన్‌వాడీ టీచర్ మంజుల, స్వప్న, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

తుర్కయాంజాల్, సెప్టెంబర్ 20: సాధారణ మరమ్మతుల కారణంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ సబ్‌స్టేషన్ మునగనూర్ ఫీడర్ పరిధిలోని బ్యాంక్ కాలనీ, టెలిఫోన్ కాలనీ, రామానుజనగర్ కాలనీ, మల్లికార్జున్‌నగ ర్‌కాలనీ, యాదాద్రినగర్, ఆదర్శ్‌నగర్, వడ్డెర బస్తీ, ప్రగతి నగర్, శేనేశ్వర దేవాలయం, అంజనాపేరి, మునగనూర్ వార్డు ఆఫీస్, గణేశ్‌నగర్, శివరామ్‌నగర్ కాలనీ శనివారం మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సర ఫరాను నిలిపివేస్తున్నట్లు ఇంజాపూర్ విద్యుత్ శాఖ ఏఈ రాములు తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మంచాల, సెప్టెంబర్ 20: మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐ టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం ఇన్‌చార్జి ఎంఈవోకు వినతిపత్రం అందజే శారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కృష్ణ, మధ్యాహ్న భోజన కార్మికులు సరిత, అలివేలు, సుగుణమ్మ పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో
భర్తకు జీవితఖైదు శిక్ష

షాద్‌నగర్, సెప్టెంబర్20: కట్టుకున్న భార్యను హత మార్చిన భర్తకు జిల్లా అదనపు ప్రత్యేక న్యాయ స్థానం న్యాయమూర్తి జీవిత ఖైదు శిక్షణ విధించి నట్లు షాద్‌నగర్ పట్టణ సీఐ విజయ్‌కుమార్ శుక్ర వారం తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం పంచాయతీ పరిధిలోని గుండ్యా తండాకు చెందిన జటావత్ లలిత, జటావత్ రమేశ్ భార్యభర్తలు. రమేశ్ లలితను మానసికంగా, శారీరకంగా వేధిస్తుం డేవాడు. ఈ నేపథ్యంలో 2020 అక్టోబర్ 30న భార్యభర్తల మధ్య ఘర్షణ నెలకొనడంతో రమేశ్ లలితను కత్తితో పొడిచి హత్యచేశాడు. ఈ విష యంలో అప్పట్లో షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలిం చారు. అనంతరం జైలు నుంచి విడుదలైనప్పటికీ షాద్‌నగర్ పోలీసులు పూర్తి ఆధారాలతో కేసు వివ రాలను న్యాయస్థానానికి తెలుపడంతో కేసును పరి శీలించిన జిల్లా న్యాయమూర్తి నిందితుడు రమే శ్‌కు జీవిత ఖైదు కఠిన శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానాను విధించారని సీఐ పేర్కొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 : శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ఏసీపీ కేవీపీ రాజుతో కలిసి సైకిల్ పెట్రోలింగ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొత్తగా ఐటీ రంగ పరిశ్రమలు, విద్యాసంస్థలు ఏర్పాటవుతున్న తరుణంలో శాంతిభద్రతల అవసరం కూడా ఎంతో ఉంటుంద న్నారు. టీసీఎస్ ఆధ్వర్యంలో ఆదిబట్లలో ఫార్మాసిటీ పరిసరాల్లో గ్రీన్‌ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరాల అదుపునకు పోలీసులు సీసీకెమెరాలు ఏర్పాటు చేస్తుండ డంతో సత్వలితాలిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏసీపీ కేవీపీ రాజు, సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేపట్టాలి

కొత్తూరు : కొత్తూరు నుంచి ఫోర్త్ సిటీ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు క్యాంపు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కొత్తూరు కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. యాచారం ఫోర్త్ సిటీకి అను సంధానం చేస్తూ కొత్తూరు వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని కొత్తూరు, పెంజర్ల, కొడిచెర్ల, ఎస్‌బీపల్లి, సిద్దాపూర్‌లకు చెందిన నేతలు ఎమ్మెల్యేను కలిశారు. అలాగే కొత్తూరు నుంచి షాద్‌న గర్ వరకు ఉన్న బైపాస్‌లో ప్రమాదాల నివారణకు వంతెల నిర్మాణాన్ని చేపట్టాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. పెంజర్ల రోడ్డు, జేపీ దర్గా, మేకగూడ, నందిగామ, కేశంపేట, బూర్గుల బైపాస్ కూడళ్ల వద్ద వంతెలను నిర్మించాలని వారు విన్నవించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, దేవేందర్, శేఖర్, దేవేందర్, ఖాజా, నర్సింహ ఉన్నారు.

సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వివేకానంద

సిటీబ్యూరో, సెప్టెంబర్ 20 (నమస్తే తెలం గాణ): నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం మొయినాబాద్‌లోని కేజీ రెడ్డి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో 'సివిల్‌సర్వీసెస్–గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్ కెరీర్ ఫర్ ఏ ఫ్రెష్ గ్రాడ్యుయేట్' పేరుతో సివిల్స్ అవగాహన సదస్సు జరిగింది. సెమినార్‌లో ప్రధానవక్తగా పాల్గొన్న 2014 సివిల్స్ అచీ వర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.జి.వివేకానంద మాట్లాడుతూ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, పొలిటికల్ అంశాల్లో పలు సమస్యలకు పరిష్కారాలు చూపడంలో యూపీఎస్సీ ప్రయాణం ఎలా ఉపయోగపడు తుందో అభ్యర్థులకు చెప్పారు. జీవితంలోని వివిధ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు పరిష్కా రమార్గాలను ఆలోచించి ముందుకుసాగాలని సూచించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యార్థుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. సివిల్స్ ఆప్షనల్స్ ఎంపిక, ప్రిపరేష న్‌కు సంబంధించి బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యా ర్థిని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ సివి ల్స్ కోసం విద్యార్థులకు మెంటర్ పర్యవేక్ష ణలో ప్రిపరేషన్ సక్సెస్‌కు మార్గమవుతుంద న్నారు. రిఫ్లెక్షన్స్ ఐఏఎస్‌అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ రమణముప్పాల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కెరీర్‌లో గ్రాడ్యుయేషన్ తర్వాత సివిల్స్ కెరీర్‌గా ఎంచుకోవడం ఉత్తమ కెరీర్ ఎంపికలో ఒకటన్నారు. సివిల్స్ ప్రిపరేషన్ కోసం సమగ్రప్రణాళిక తయారు చేసుకుని సరైన మార్గనిర్దేశనంలో వెళ్తే లక్ష్యం సాధించ వచ్చన్నారు.

అవగాహన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సి పాల్ నర్సయ్య, ప్లేస్‌మెంట్స్ డీన్ డేనియల్ ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లిలోని 15వ వార్డులో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 20 : పరిసరాల శుభ్రత అందరి బాధ్యత అని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా–2024 కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లిలోని 15వ వార్డులో తడి, పొడి చెత్త సేకర ణపై ఇంటింటికీ అవగాహన కల్పించారు. అదేవిధంగా శంకర్‌ప ల్లిలోని తెలంగాణ మాడల్ స్కూల్‌లో శుభ్రతపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మాడల్ స్కూల్ విద్యార్థులు, మున్సిపల్ మేనేజర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా–2024 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, వీధులు, మురుగుకాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నరేందర్‌రెడ్డి హాజరై మాట్లా డుతూ.. గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా డ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పారిశుధ్య నిర్వహ ణపై పంచాయతీ కార్యదర్శి సందీప్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, తిరుపతిరెడ్డి, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతపై అవగాహన

మంచాల : స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల వసతి గృహంలో మంచాల ఎంపీడీవో బాలశంకర్ విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారాన్ని పారబోయకుండా చెత్తసేకరణ వాహ నాలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి, ఏపీవో వీరాంజనేయులు పాల్గొన్నారు.

షాబాద్ : మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పోతుగల్ పంచాయతీ కార్యదర్శి అశోక్ ఇంటింటికీ తిరిగి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీవో వీరాసింగ్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇంటింటి చెత్తసేకరణ, చెత్త వేయు విధానం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపాలిటి సిబ్బందితో రాగన్నగూడ వార్డు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 17 నుంచి జరిగిన కార్యక్రమాలపై తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేం దర్‌రెడ్డి ఆరా తీశారు. అక్టోబర్ 2వ తేదీన జరిగే స్వచ్ఛత కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్‌వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఈఈ హరీశ్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

ఓటర్లనుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

యాచారం, సెప్టెంబర్20: వార్డులవారీగా ముసాయి దా(డ్రాఫ్ట్) ఓటరు జాబితా సవరణలపై ఎంపీ డీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలతలు మంథ న్‌గౌరెల్లి, తమ్మలోనిగూడ, నల్లవెల్లి, ధర్మన్నగూడ తది తర గ్రామాల్లో పర్యటించి శుక్రవారం ఓటర్లనుంచి అభ్యంతరాలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల నుంచి స్వీకరించిన అభ్యంతరాలను పూర్తి స్థాయిలో పరిశీలించి సవరించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబి తాలో సవరణలు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 21 సాయంత్రం 5గంటలలోపు మండల పరిషత్ కార్యాలయంలో లిఖితపూ ర్వకంగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

జాబితాను సవరించాలని వినతి

ముసాయిదా ఓటరు జాబితాలో నెలకొన్న తప్పులను వెంటనే సవరించాలని కోరుతూ మేడిపల్లికి చెందిన బీజేవైఎం మండల నాయ కుడు బన్నె శివమోడి పంచాయతీ కార్యదర్శి కిషన్‌కు శుక్రవారం పంచాయతీ కార్యాల యంలో వినతిపత్రాన్ని అందజేశారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని 14 గ్రామాల ఓటరు లిస్టులో ఉన్న తప్పులను సరిచేయాలని కోరుతూ బీజేపీ మండల అధ్య క్షుడు బండిగారి విష్ణుగౌడ్ ఆధ్వర్యంలో శుక్ర వారం తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణికి పలు పార్టీల నాయకులు వినతి పత్రం సమర్పించారు. వీరితో పాటు ఆయా గ్రామాలకు చెందిన యువజన సంఘాల నాయకులు ఉన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 20: ఈ నెల 23వ తేదీన చేవెళ్ల కోర్టులో నిర్వహించే లోక్ అదా లత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మోకిలా, షాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన లేదా దొరికిన బాధ్యులు ఈ నెల 23వ తేదీ నుంచి 28 వరకు ఆధార్ కార్డు, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ తీసుకొని చేవెళ్ల మండల కేంద్రంలోని కోర్టులో హాజర్ కావాలని తెలి పారు. ఈ లోక్ అదాలత్‌లో తక్కువ జరిమా నాతో సంబంధిత కేసులు పరిష్కరించను న్నట్లు చేవెళ్ల ట్రాఫిక్ సీఐ తెలిపారు. ఈ అవ కాశాన్ని పట్టుబడిన ప్రతి వాహనదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిందితులపై
చర్యలు తీసుకుంటాం

మాడ్గుల, సెప్టెంబర్20: యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజునాయక్‌ను కులం పేరుతో దూషిస్తూ, తనపై కుమార్, అతడి మిత్రులు కలిసి కర్ర లతో దాడి చేశారంటూ మాడ్గుల పోలీస్‌స్టే షన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సీ ఎస్టీ అకృత్యాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. శుక్రవారం దర్యాప్తులో భాగంగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు మండలంలోని నాగిళ్ల గ్రామంలోని ఘటనా స్థలాన్ని సందర్శిం చారు. నిందితులపై చర్యలు తీసుకుంటా మని తెలిపారు. అదేవిధంగా సీఐ జగదీశ్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 28 వరకు కొనసాగుతుందన్నారు.

కందవాడలో పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలి

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 20 : కందవాడ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని శుక్రవారం కందవాడ గ్రామస్తులు జిల్లా ఉప వైద్యాధికారి దామోదర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. కందవాడ, చుట్టు పక్కల గ్రామాలు గుండాల, లక్ష్మీగూడ, సాయిరెడ్డి గూడ, నారాయణదాస్ గూడ, మల్లారెడ్డి గూడ, ఎర్రోని కొటాల, పల్గుట్ట తదితర గ్రామాల జనాభా 20 వేలకు పైచిలుకే ఉంటుందని, మాకు దగ్గరలో పీహెచ్‌సీ అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అన్ని గ్రామాలకు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆలూర్‌లోనే ఉందని, దూరభారంతో బాలింతలు, గర్భిణులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ